# మంత్రి తుమ్మలకు
# అభినందనలు







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాక యావత్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాజకీయ దిగ్గజ నాయకునిగా పేరుగాంచిన అభివృద్ధి ప్రదాత, మచ్చలేని రాజకీయ నాయకుడు, ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ తుమ్మల నాగేశ్వరరావుకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలతో పాటు, వివిధ కీలక మంత్రిత్వ శాఖలను కేటాయించి ఆయన గౌరవాన్ని మరింతగా పెంచారని అగ్రి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జ అనిల్, పోటు శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు. అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం జిల్లా రాజకీయాలకు వన్నెతెచ్చారని అనిల్, శ్రీధర్ పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఏనాడూ మచ్చలేని రాజకీయాలను నడిపిన చరిత్ర ఒక్క తుమ్మలకే దక్కుతుందన్నారు. తను రాజకీయాల్లో ప్రవేశించిన నాటినుండి ఇప్పటికి మహానాయకుడు, పేదల పెన్నిధి, తొమ్మిది నెలల్లోనే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి చరిత్ర సృష్టించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు గారి మంత్రి వర్గంలో పనిచేసిన తుమ్మల ఆయన రాజనీతితో చంద్రబాబు

## డా.కావ్య హాస్పిటల్స్‌కు
# తెలంగాణ బిజినెస్ అవార్డు






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం నగరంలోని ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్‌గా పేరుగాంచిన కావ్య హాస్పిటల్స్ వైద్యురాలు డా.కావ్యచంద్ యాలముడి మరో ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది. ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులను సొంతం చేసుకున్న డా.కావ్యచంద్ తాజాగా 'తెలంగాణ బిజినెస్ అవార్డు-2023' కు ఎంపికయ్యారు. ఖమ్మం జిల్లా ప్రయివేటు వైద్య రంగంలో ఎండోక్రైనాలజీ, డయాబెటాలజీ,, జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్ మెడిసిన్ విభాగాలలో డా.కావ్య అతితక్కువ కాలంలో అందించిన విశిష్ట సేవలకు గాను డా.కావ్యచంద్‌కు 'తెలంగాణ బిజినెస్ అవార్డు-2023' అందుకుకన్నారు. డా.కావ్యకు అవార్డు దక్కడం పట్ల కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యాలముడి, ప్రసూనపారుపల్లి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

### డా.కావ్యకు అవార్డుల పంట..

డా.కావ్య ఒక్క వైద్యరంగంలోనే కాక మరిన్ని రంగాల్లోనూ తన ప్రతిభ చాటుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో తొలి మహిళా ఎండోక్రైనాలజిస్ట్‌గా గుర్తింపు పొందిన డా.కావ్య మాతృభాష తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్, కన్నడ, మరాఠి, తమిళం, ఉర్దూ లాంటి భాషల్లో పట్టు సాధించినట్టు డా.కావ్య తెలిపారు. ఎండోక్రైనాలజీకి సంబంధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ అంశాలపై వ్యాసాలు రాసినట్టు తెలిపారు. ఎడిటోరియల్ బోర్డు సభ్యులుగా కూడా ఉన్నట్టు తెలిపారు. యూరోపియన్ జర్నల్ ఆఫ్ మెడిసిన్, అమెరికా జర్నల్ ఆఫ్ మెడిసిన్, ఇంటర్‌నేషనల్ జర్నల్ ఆఫ్ మెడిసిన్ ఇన్ఫెక్షన్ డిసీజెస్, ఇంటర్‌నేషనల్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌కు సంబంధించిన సర్టిఫికెట్లు అందుకున్నట్టు తెలిపారు. 2019లో బెస్ట్ రివ్యూయర్ అవార్డు, 2020లో జాతీయస్థాయి రియల్‌సూపర్ ఉమెన్, 2020లో ఫరెవర్ స్టార్ ఇండియా అవార్డు, 2020లో టైమ్స్ ఆఫ్ ఇండియా నుండి బెస్ట్ డాక్టర్ అవార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లో సాధించినట్టు తెలిపారు. యూఎస్ఏ లోని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ క్లీవ్‌లాండ్ క్లినిక్ (అమెరికా) డయాబెటీస్, హైపర్‌టెన్షన్ కు సంబంధించి జరిగిన సమావేశంలో ప్రసంగించారు. కోవిడ్ సమయంలో భారతదేశంలో నిర్వహించిన కోవిడ్‌వ్యాక్సినేషన్ స్టడీకి సంబంధించి ఉభయ తెలుగురాష్ట్రాల్లో డా.కావ్య ఒక్కరే చోటుదక్కించుకున్నట్టు డా.కావ్య తెలిపారు. ఇండియాలోని అసోసియేషన్ ఆఫ్ ఫిజీషియన్స్ ఆఫ్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ఫ్యాకల్టీగా, చైర్‌పర్సన్‌గా తాను ఉన్నానని డా.కావ్య తెలిపారు. రీసెర్చ్ స్కాలర్స్ స్టడీ ఆఫ్ డయాబెటీస్ ఇన్ ఇండియా, థైరాయిడ్ క్లినిక్స్, డయాబెటీస్ క్లినిక్స్, హైపర్ టెన్షన్ క్లినిక్స్‌కు గాను దేశం లో అవగాహన కల్పించినట్టు తెలిపారు. అందుకు గాను అనేక అవార్డులు అందుకున్నారు. 2020లో గుడ్‌విల్ అంబాసిడర్ ఫర్ వృథ్వీ ఉమెన్ క్లైమెట్ మూమెంట్ అవార్డు, 2022లో బెంతం అంబాసిడర్ యూకే, యూఏఈ దేశంలో పబ్లిష్ అయిన బుక్స్‌కు ఇండియాకు సంబంధించి నేషనల్ అంబాసిడర్‌గా ఉన్నారు.